క్లుప్తంగా

## అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు



అన్నదాత దంపతులను సన్మానిస్తున్న మాలధారులు

**కొండమల్లేపల్లి :** మండల కేంద్రంలోని శ్రీ సీతారామ ఆంజనేయ చంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం అయ్యప్ప మాలదారులు గురుస్వామి చిట్టెడి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుండిగల పద్మా వెంకటేశ్వర్లు, బత్తుల యశోద శ్రీనివాస్ దంపతల సహకారంతో అయ్యప్ప మాలాదారులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుండిగల అశోక్ దంపతులు, నగేశ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి



మృతదేహాల వద్ద నివాళులర్పిస్తున్న రాంచందర్‌నాయక్

**పెద్దవూర :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గిరిజన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని ఆలిండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిడమనూరు మండలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని నీమానాయక్‌తండా, పూల్యాతండాలకు వెళ్లి వారి భౌతికకాయాలపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. నిరుపేద గిరిజన కుటుంబాలకు చెందిన, ఇంటికి పెద్దదిక్కుగా ఉండి హైదరాబాద్‌కు వెళ్లి వలస వెళ్లి కూలీనాలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు జటావత్ రవినాయక్, శ్రీకర్, శివాజీనాయక్, శంకర్, సీతారాం, లక్ష్మణ్, శ్రీను, భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

## కట్టా శేఖర్‌రెడ్డికి పరామర్శ



శేఖర్‌రెడ్డిని పరామర్శిస్తున్న సీపీఐ నాయకులు

**మాడుగులపల్లి :** సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ కట్టా శేఖర్‌రెడ్డి మాతృమూర్తి జానమ్మ ఇటీవల మృతి చెందగా సోమవారం సీపీఐ నాయకులు మర్రిగూడెంలో శేఖర్‌రెడ్డిని పరామర్శించారు. జానమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పల్లా వెంకట్ రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉజ్జిని రత్నాకర్‌రావు, కార్యవర్గ సభ్యులు పల్లా నర్సిరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, సీనియర్ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి, కట్టా వెంకట్‌రెడ్డి, మండల కార్యదర్శి పుల్లెంల అబ్రహం తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



మోహన్‌బాబును పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి వెంకట్‌రెడ్డి

**నల్లగొండ:** పట్టణంలోని ఒకటో వార్డు పానగల్‌కు చెందిన కౌన్సిలర్ ఆలకుంట్ల రాజేశ్వరి ఆమె భర్త మోహన్‌బాబు సోమవారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్, 30వ వార్డు కౌన్సిలర్ నవీన్‌కుమార్‌గౌడ్, కౌన్సిలర్లు సమద్, జహంగీర్ పాల్గొన్నారు.

## విధుల్లోకి తీసుకోవాలని మంత్రికి వినతి

**నల్లగొండ:** హౌసింగ్ కార్పొరేషన్ సిబ్బంది తమను విధుల్లోకి తిరిగి తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ తమ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో నరసింహ, బోనగిరి బ్రహ్మచారి, మదార్, సంతోష్‌కుమార్, భిక్షం, నరసింహ, ఫయాజుద్దీన్, శోభారాణి ఉన్నారు.

# ఉత్సాహంగా క్రిస్మస్ వేడుకలు



నాగార్జున సాగర్ : సాగర్‌మాతా ఆలయంలో దివ్యబలిపూజలో పాల్గొన్న భక్తులు



మాడుగులపల్లి : క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ, తదితరులు

**నాగార్జునసాగర్ :** సాగర్‌లోని కాలనీల్లో క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. చర్చిల్లో ప్రార్థనలు చేయడంతో పాటు విచారణ గురువులు, చర్చి పాదర్స్, సిస్టర్స్ గీతాలపాణలు, క్రీస్తు గురించి వివరణలు, సందేశాలను వినిపించారు.

**పెద్దవూర :** క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలను విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. నూతన దుస్తులను ధరించిన క్రైస్తవులు చర్చిలకు వెళ్లి క్రైస్తవ మతగురువుల ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదలకు దుస్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మహాలక్ష్మి పెరుమాళ్ల ప్రభాకర్, జంగాల శంకర్, కాశిమళ్ల జగన్, రాములు, బోగరి చిన అంజయ్య, దండెం సైదమ్మ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**తిరుమలగిరి (నాగార్జునసాగర్) :** క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవులు సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలను విద్యుదీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో అశోక్, బాలు, మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

**దిండి :** మండలంలోని సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శైలేష్, జయవర్ధన్, విజయ్, హరీస్, రేణయ్య, రమేష్, ప్రేమ్‌కుమార్, ఆనంద్, జనార్ధన్, వెంకటయ్య, ప్రేమానందం, రాములు,సూరి, ఆలేశ్వర్, శ్రీను, వెంకటేశ్ పాల్గొన్నారు.

**పెద్దఅడిశర్లపల్లి :** మండలంలో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా క్రిస్టియన్లు ఒకరికొకరు స్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు అంగడిపేట, ఘనపురం, నీలంనగర్, రంగారెడ్డిగూడెం తదితర గ్రామాల్లోని చర్చిల్లో ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు బాబునాయక్, ముత్తయ్య, సాంసన్, నెల్సన్, యేసురత్నం, విజయ్, వెంకటేష్, సుందర్, ప్రభాకర్, సన్ని పాల్గొన్నారు.

**కొండమల్లేపల్లి :** కొండమల్లేపల్లి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి, పెండ్లిపాకల, చింతకుంట్ల, జూనూతల, అజ్మాపురం, పాల్వాయి, ముష్టిపల్లి గ్రామాల్లోని చర్చిల్లో క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చిల్లో యేసు క్రీస్తు జీవిత ముఖ్య ఘట్టాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు దేవకుమార్, యేకుల సామ్యూల్, సాంసన్, పరమేశ్, రవికుమార్, దామోదర్, యాదగిరి, స్టీఫెన్, యేకుల సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**గుర్రంపోడు :** మండలకేంద్రంలోని ఇమ్మానియేల్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాస్టర్‌లు డేవిడ్ లహిర్‌సన్, కొల్లు విఠల్, జాన్‌లు ప్రార్థనలు చేయించారు. వృద్ధులకు, వితంతువులకు పాస్టర్ కొల్లు విఠల్ ఆధ్వర్యంలో దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, శ్రీకాంత్, చంటి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

**అడవిదేవులపల్లి :** క్రిస్మస్ వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ముందుకు చర్చీలు, మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అడవిదేవులపల్లి, ఉల్సాపాలెం. ముదిమాణిక్యం, నడిగడ్డ, నల్లమోట్టతండ, కాలువకట్ట తదితర గ్రామాల్లో నిర్వహించారు. జిలకరకుంటతండ గ్రామ పంచాయితీలోని హాంతండలో జరిగిన ఈ వేడుకల్లో ఎంపిపి ధనావత్ బాలాజీనాయక్ తదితరులున్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** మిర్యాలగూడ పట్టణంలోని పలు వార్డుల్లో ఉన్న చర్చీలు, మందిరాలలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రత్యేక ప్రార్ధనలను నిర్వహించారు. అనంతరం బాల ఏసు జన్మదిన వేడుకల గురించి వివరించారు. క్రిస్మస్ వేడుకలకు నిర్వహించేందుకు చర్చిలు విద్యుత్ కాంతులు వెదజల్లుతున్నాయి.



పెద్దవూర : బట్టుగూడెం చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎంపీటీసీ మహాలక్ష్మి



తిరుమలగిరి : ఎల్లాపురంతండాలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

**వేములపల్లి :** క్రిస్మస్ వేడుకలను మండల కేంద్రంలోని సెంటినరి బాప్టిస్ట్ చర్చిలో సోమవారం క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సీబీసీ పాస్టర్ రెవ సర్జన్ మాట్లాడారు. ప్రపంచ మానవాళి పాపపరిహారార్థం ఏసుక్రీస్తు ఈ లోకంలో జన్మించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాల్మన్‌రాజ్, జోసల్ డానియేల్, నతానియేల్, వెంకటరత్నం, శాంసన్, ఇమ్మానియేల్, తీగల జాన్, దానియల్, ధర్మయ్య, పుట్టల వజ్రమ్మ, సరిత, సమాధాన్‌రాజ్, అశోక్ పాల్గొన్నారు.

**త్రిపురారం :** మండలంలోని పలు గ్రామాల్లో క్రిస్మస్ పండుగను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని చర్చిలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకంక్షలు తెలిపారు. ఏసు క్రీస్తు ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బుచ్చిరెడ్డి, నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, చిలుముల శ్రీను, శివ పాల్గొన్నారు.

**మాడుగులపల్లి :** మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని ప్రార్థనా మందిరాలు, చర్చిల్లో ఉదయం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసు ప్రభువును ఆరాధిస్తూ విశ్వాసకులు భక్తిగీతాలు ఆలపించారు. పాస్టర్ల సందేశం అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకొని పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు క్రైస్తవ మత పెద్దలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీవిద్యరాజు, జడ్పీటీసీ పుల్లెంల సైదులు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డి, సర్పంచులు నిమ్మల గోవిందమ్మ, మంగ యాదయ్య, సుధాకర్, గడ్డమీది సైదులు, పాస్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



డిండి: ప్రార్థనలు చేస్తున్న క్రిస్టియన్లు



కొండమల్లేపల్లి : క్రిస్మస్ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేస్తున్న క్రిస్టియన్లు



గుర్రంపోడు : పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న క్రైస్తవులు



త్రిపురారం : మహిళకు గిఫ్ట్ ప్యాక్ అందిస్తున్న ఎంపీపీ పాండమ్మ



కొండమల్లేపల్లి : చర్చిలో క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



అడవిదేవులపల్లి : క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ బాలాజీనాయక్, తదితరులు



మిర్యాలగూడ టౌన్ : విశ్వాసపరిచర్య చర్చిలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



వేములపల్లి చర్చిలో మాట్లాడుతున్న పాస్టర్ రెవ సర్జన్



నాగార్జునసాగర్ : చర్చిలో గీతాలాపన చేస్తున్న మహిళలు

## యాదగిరిని పరామర్శించిన మాజీ మంత్రి జానారెడ్డి



రాములమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జానారెడ్డి

**హాలియా :** జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి, శ్రీనివాస్ తల్లి చిట్టిప్రోలు రాములమ్మ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి సోమవారం హాలియా పట్టణంలో బాధిత నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిట్టిప్రోలు రాములమ్మ చిత్రపటానికి జానారెడ్డి పూలవేసి నివాళులర్పించారు. పరార్శించిన వారిలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యడవెల్లి రంగసాయిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు మేరెడ్డి వెంకట్ రాహుల్, వీరయ్య, సత్యం, కొండ శ్రీనివాస్‌రెడ్డి మిట్టపల్లి వాసులు, వెంపటి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, శివ మారయ్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్ష పదవి బీసీకి ఇవ్వాలని రాహుల్‌గాంధీకి లేఖ

**మిర్యాలగూడ టౌన్ :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవిని ఓబీసీలకు ఇవ్వాలని కోరుతూ సోమవారం ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీకి లేఖను పంపినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రధాన పాత్ర ఓబీసీలదేనన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సీఎంగా ఒక రెడ్డి, డి ప్యూటీ సీఎంగా ఒక ఎస్సీ దళితులకు అవకాశం ఇచ్చారన్నారు. 55శాతం బీసీలు ఉన్నందున తెలంగాణ పీసీసీని బీసీలకు కేటాయించాలని కోరారు.

## ఆకట్టుకున్న విద్యుత్ ప్రభలు



జాతరలో ఏర్పాటు చేసిన ప్రభ

**చందంపేట :** చందంపేట మండలంలోని కంబాలపల్లి గ్రామంలో మహాలక్ష్మమ్మ జాతర సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలు పలువురిని ఆకట్టుకున్నాయి. గ్రామంలో 10 విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేయగా ఒక్కో విద్యుత్ ప్రభ ఏర్పాటు చేసేందుకు సుమారు రూ.4లక్షల వరకు ఖర్చవుతుందని అంచనా. ఈ క్రమంలో గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభ కాంతులతో గ్రామం మొత్తం సందడి నెలకొంది. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దేవరకొండ నియోజకవర్గంలోనే ఒక్క చందంపేట మండలంలోని కంబాలపల్లి గ్రామంలోనే జాతర సందర్భంగా విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేస్తుంటారు. ఆంధ్రలోని చిలుకలూరిపేట నుంచి రప్పించి విద్యుత్ ప్రభను ఏర్పాటు చేయిస్తుంటారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న ఉద్యోగ సంఘం నాయకులు

**మిర్యాలగూడ టౌన్ :** మండలంలోని లావూడితండాలోని ప్రాథమిక పాఠశాలలో అటెండర్, స్వీపర్‌గా పని చేస్తున్న పానగోతు బిచ్చనాయక్(40) కొంత కాలంగా అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అటెండర్ ది పేదకుటుంబ కావడంతో లావూడి తండా ఉద్యోగులు ముందుకు వచ్చి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. లావూడి తండా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూ.20వేలను ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ ఎంతో కాలంగా పనిచేస్తున్న అటెండర్ బిచ్చనాయక్ ఆకాల మృతి బాధాకరంగా ఉందన్నారు. ఆర్థిక సాయం అందించిన వారిలో లావూడి తండా ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు లావూడి జగన్, ప్రధాన కార్యదర్శి వరలక్ష్మి, సభ్యులు కోట, గోవిందు, భాగ్యలక్ష్మి, భూపతి, భాగ్యలక్ష్మి, సరోజ, హరి, భూపతి, రాజు, హరి, తదితరున్నారు.

## రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

**పెద్దవూర:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ప్రతీ కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుర్ర శంకర్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పూల్యాతండా, మల్లెవానికుంటతండాలలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృతులకు ఆయన నివాళులర్పించి, వారి కుటుంబాలను పరామర్శించి మాట్లాడారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గిరిజనులు అంతా రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాలకు చెందిన వారని, వారి మృతితో కుటుంబాలకు పెద్ద దిక్కును కోల్పోయారని అన్నారు. తీవ్ర గాయాల పాలై చికిత్స పొందుతున్న వారికి నాణ్యమైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ నరేష్‌నాయక్, రమావత్ బాలునాయక్, కుర్ర మంజీనాయక్, జగన్ ఉన్నారు.



నివాళులర్పిస్తున్న కుర్ర శంకర్‌నాయక్

## ఓబీసీలకు మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న పోగుల సైదులు

**మిర్యాలగూడ టౌన్ :** కేంద్రంలో ఓబీసీలకు మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పొగుల సైదులు గౌడ్ అన్నారు. సోమవారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ×మేమెంతో..మాకంతఠ అనే నినాదంతో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజీలేని ఉద్యమాలను చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో బీసీ బిల్లును పెట్టి బీసీలకు 50శాతం చట్ట సభల్లో రిజర్వేషన్ కల్పించాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటాను ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేముల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ, మహాజన నాయకులు బొంగరాల మనోహర్ తదితరులున్నారు.

# మాజీ ప్రధాని వాజ్‌పేయికి నివాళి



పెద్దఅడిశర్లపల్లి : వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



మిర్యాలగూడ టౌన్ : బస్టాండ్‌లో అన్నదానం చేస్తున్న బీజేవైఎం నాయకులు

**మిర్యాలగూడ టౌన్ :** దేశ రాజకీయాల్లో ఉత్తమ పార్లమెంటేరియన్, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి అని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిల్లంచర్ల అభి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు అన్నారు. సోమవారం వాజ్‌పేయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు, ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్, పట్టణ పార్టీ కార్యదర్శులు చిలుకూరి శ్యాం, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదమాం వెంకన్న, మొదాల అశోక్, మేడీ నవీన్, అసెంబ్లీ కన్వీనర్ పెద్దమాం భరత్, నాయకులు ఇరుగుదిండ్ల నరేష్, రావుల నరేష్, బట్టు మధు, సతీష్, మహేష్ తదితరులున్నారు.

**బీజేపీ కార్యాలయంలో..**

భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు సోమవారం పట్టనంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి వాజ్‌పేయి చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు, జిల్లాప్రధాన కార్యదర్శి రమేష్, పట్టణ పార్టీ కార్యదర్శి చిలుకూరి శ్యాం, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిల్లంచర్ల అభి, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ పెదమాం భరత్ ఉన్నారు.

**మిర్యాలగూడ :** మాజీ ప్రధాని వాజ్‌పేయ్ జయంతిని సోమవారం దామరచర్ల మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు బి.జానకిరాంరెడ్డి వాజ్‌పేయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిమ్మల విజయ్, ఈగ సైదారావు, కందుల సైదిరెడ్డి, రంగానాయక్, జానయ్య, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

**పెద్దఅడిశర్లపల్లి :** భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ జయంతి వేడుకలను బీజేపీ ,లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిఫల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, బీజేపి నాయకులు కర్నాటి సురేష్, గుండాల అంజయ్య, రవి ప్రసాద్, గాజుల రాజేష్, చీదెళ్ల వెంకటేశ్వర్లు, జంగయ్య, పద్మ, చంద్రీశ్వర్, హరి ఉన్నారు.

**చింతపల్లి :** భారత మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చెనమోని రాములు, మండల అధ్యక్షుడు శివర్ల రమేశ్, కుకుడపు రామకృష్ణ, వెన్నం శేఖర్, జాంగీర్, సైదులు, మహేశ్, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

**కొండమల్లేపల్లి :** భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేతావత్ లాలునాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేతావత్ లాలునాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవానికి వాజ్‌పేయి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సాంబశివగౌడ్, ఏటి.కృష్ణ, వనం జగదీశ్వర్, జితేందర్, యాదగిరి, నగేశ మల్లే, అంజినాయక్, భరత్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



చింతపల్లి : పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు



మిర్యాలగూడ : వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



కొండమల్లేపల్లి : కేక్ కట్ చేస్తున్న బీజేపీ నాయకులు